TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# తెలంగాణ రిసోర్స్ సెంటర్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **11.01.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **'ఆంక్షలు లేని తెలంగాణ-రాజకీయ పార్టీలు, ఉద్యమ సంస్థలు-వాటి బాధ్యతలు'** అనే అంశంపై 104'వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చా కార్యక్రమంలో వక్తలుగా: ప్రొ॥ కె. మధుసూధన్‌రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్, ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీ వి. ప్రకాశ్, ప్రెసిడెంట్, జయశంకర్ తెలంగాణా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్, శ్రీ డి.పి. రెడ్డి, ఛైర్మన్, తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం(టిడిఎఫ్), శ్రీ మధురెడ్డి, ఫార్మర్ ప్రెసిడెంట్, టిడిఎఫ్(యుఎస్ఎ) పాల్గొన్నారు.

ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాలు చేసింది తెలంగాణ ప్రాంతం. కానీ ఈ రోజు ఈ డ్రాఫ్ట్ బిల్లు ద్వారా తెలంగాణ ఇస్తున్నాం అంటూనే ఆంధ్రావాళ్ళ కోరికలు తీరుస్తున్నారుఈ ఇన్ని పోరాటాలు చేసి, ఈ రోజు తనను తాను పరిపాలించుకునే అవకాశం కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది. ఈ సందర్భంలో మళ్ళీ హైద్రాబాద్ మీద తెలంగాణకు హక్కు లేకుండా చెయ్యడం చాలా దుర్మార్గమైన విషయం. రాజ్యాంగం ప్రకారం ఎక్కడైనా ఏ ప్రాంతంపైనైనా కేంద్రానికి అధికారం ఉంటుంది. మరి ఈ లెక్కన రేపు తెలంగాణలో సీమాంధ్రులపైన దాడులు జరుగుతాయి అంటే అప్పుడు కేంద్రం తమ అధికారాలు ఉపయోగించవచ్చు. కానీ ఈ పునర్వ్యవస్థీకరణ బిల్లులో సీమాంధ్రులకు రక్షణల పేరుతో హైద్రాబాద్‌ను 10 సం॥లు ఉమ్మడి రాజధానిగా ఉంచడం తెలంగాణను మళ్ళీ మోసం చెయ్యడమేకదా!

సీమాంధ్రులు చేసిన కుట్రల వల్ల ఇక్కడ గొలుసు చెరువుల వ్యవస్థను ధ్వంసం చేశారు. తెలంగాణకు ప్రాజెక్టులు లేకుండా చేసి మొత్తం వ్యవసాయ రంగాన్ని విధ్వంసం చేశారు. జనాభా ప్రాతిపదికన అప్పులు, ఆస్తులు పంచుతాం అనడం సరిఅయినది కాదు. ఎందుకంటే ఆంధ్ర ప్రాజెక్టుల కోసం తెచ్చిన అప్పులకు తెలంగాణ బాధ్యత వహించదు. కేవలం తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులకు మాత్రమే బాధ్యత వహిస్తుంది. ముఖ్యంగా తెలంగాణ రాజకీయ పార్టీలు, తెలంగాణ రాష్ట్రమే ప్రత్యేక ఎజెండాగా ఉన్న పార్టీలు పార్లమెంట్‌లో ఆంక్షలు లేని తెలంగాణను తేవడమే లక్ష్యంగా పనిచెయ్యాలి. అధికార పక్షం, ప్రతిపక్షం, కాంగ్రెస్, బిజెపిలకు అర్థం చేయించి, అప్పులు లేని తెలంగాణ తెచ్చుకోవాలి.

న్యాయ వ్యవస్థను విభజించడం ఒక గంటపని. ఎందుకంటే జిల్లాలవారిగా కేసులు ఉంటాయి కాబట్టి రెండు రాష్ట్రాలకు ప్రత్యేకమైన హైకోర్టును ఏర్పాటు చెయ్యాలి. అంతేకాక ఆంక్షలుతో తెలంగాణ వస్తే తెలంగాణకు నిత్యగండమే కాబట్టి తెలంగాణ వచ్చిందని ఊరుకుంటే మనం మట్టికొట్టుకుపోతాం అని వక్తలు పేర్కొన్నారు.

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

బ్రతుకుతెరువుకోసం హైద్రాబాద్ వచ్చిన ఆంధ్రులు ఇవాళ అదే హైద్రాబాద్‌ను వదులుకోలేకపోతున్నారు. దీనిని ప్రధాన ఎజెండాగా తీసుకుని పోరాడాలి. కేవలం రెండు సం॥లు తాత్కాలికంగా పరిపాలన డివిజన్‌ను ఏర్పాటు చెయ్యాలి. ఈ మొత్తం ఆంక్షలు తీసివేయడంకోసం, ఉన్నత విద్యలో కామన్ ఎంట్రన్స్ తొలగించాలి. డ్రాఫ్ట్ బిల్లులో అన్ని ఆంక్షలు తొలగించాలి. ఆంక్షలను ప్రజలకు వివరించి ఆంక్షలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. దానిలో ప్రజా సంఘాల బాధ్యత, ఉద్యమకారుల బాధ్యత అత్యంత ప్రధానం. అని వక్తలు పేర్కొన్నారు. రేపటి తెలంగాణ పునర్నిర్మాణంకోసం అందరం ఐక్యంగా ప్రయత్నం చెయ్యాలి.

ఈ కార్యక్రమంలో డి.కృష్ణ, సనాఉల్లా, శ్యాప్రసాద్ రెడ్డి, నరహరి, కొమ్మిడి నర్సింహారెడ్డి, పిట్టల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**కో-ఆర్డినేటర్, టిఆర్‌సి**